**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 04 ఫిబ్రవరి, 2022.**

## కొవ్వాడ అణు విద్యుత్ కేంద్ర ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. అణు విద్యుత్ స్థాపక వ్యయమేగాక నిర్వహణా వ్యయం కూడా ఎక్కువ కనుక అది అత్యంత ఖరీదైనది, అంతేకాదు ప్రమాదకరమైనది కూడా. అభివృద్ధి చెందిన దేశాలన్నిటా అణువిద్యుత్ కేంద్రాలను కొత్తగా నిర్మించడంలేదు సరికదా ఉన్నవాటిలో కొన్నిటిని మూసివేస్తున్న పరిస్థితి. కొవ్వాడ ప్లాంటు నిర్మిస్తే అక్కడ జరగరానిదేదైనా జరిగితే అటు ఒడిషాలోని ఛత్రపూర్ మొదలు ఇటు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ వరకు భస్మీపటలమయ్యే ప్రమాదముంది. వినాశకరమైన అణు విద్యుత్ ప్లాంట్ వద్దని గుజరాత్‌లోని మితివిర్ది ప్రజలు వెళ్లగొడితే ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయాలని మోడీ సర్కారు యత్నించడం దారుణం. కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంటు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని సిపిఎం కోరుతోంది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి